

ఆలయ నిర్వాహకులకు చెక్కులను అందజేస్తున్న ఎంపీ అనిల్‌కుమార్‌యాదవ్, మేయర్ విజయలక్ష్మి, టీపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ అజారుద్దీన్, కార్పొరేటర్లు

సంస్కృతి, సంప్రదాయాలను కాపాడుకోవాలి: ఎంపీ

బంజారాహిల్స్, జూలై 15 (ఆంధ్రజ్యోతి): తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలను కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని రాజ్యసభ సభ్యుడు అనిల్‌కుమార్‌యాదవ్ అన్నారు. శ్రీనగర్‌కాలనీ వెంకటేశ్వరస్వామి కల్యాణ మండపంలో సోమవారం జూబ్లీహిల్స్ నియోజకవర్గంలో బోనాల నిర్వహణ చెక్కులను ఆలయ నిర్వాహకులకు అందజేశారు. ముఖ్యఅతిథిలుగా అనిల్‌కుమార్‌యాదవ్, మేయర్ గద్వాల్ విజయలక్ష్మి హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బోనాలను ఘనంగా నిర్వహించడానికి ప్రభుత్వం ఈ నిధులను మంజూరు చేసిందన్నారు. ఈ డబ్బులను ఆలయ నిర్వాహకులు సక్రమంగా వినియోగించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జూబ్లీహిల్స్ కాంగ్రెస్ ఇన్‌చార్జి అజారుద్దీన్, ఆలయ ఈవో లావణ్య, కార్పొరేటర్లు వనం సంగీతాయాదవ్, సీఎన్‌రెడ్డి, కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

మొహర్రంను శాంతియుతంగా నిర్వహించుకోవాలి



పీర్లకు దట్టీ సమర్పిస్తున్న ఎమ్మెల్సీ మీర్జా రహ్మత్ బేగ్

బంజారాహిల్స్, జూలై 15 (ఆంధ్రజ్యోతి): మొహర్రంను శాంతియుతంగా నిర్వహించుకోవాలని ఎమ్మెల్సీ మీర్జారహ్మత్‌బేగ్ అన్నారు. ఎల్లారెడ్డిగూడలో అషూర్ ఖానాలో సోమవారం ఎమ్మెల్సీలు మీర్జారహ్మత్‌బేగ్, మీర్జా రియాజ్ పీర్లను దర్శించుకున్నారు. ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించి దట్టీలను సమర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మొహరంను కులమతాలకతీతంగా నిర్వహించుకుంటున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంఐఎం నాయకుడు ఎస్‌కే జాఫర్, అజర్, షేక్ నిజాం, షేక్‌షరీఫ్, షేక్ షఫీ తదితరులు పాల్గొన్నారు.



విద్యార్థులకు బ్యాగులు పంపిణీ చేసిన కార్పొరేటర్ పి.విజయారెడ్డి

పేద విద్యార్థులను ప్రోత్సహించాలి: విజయారెడ్డి

బంజారాహిల్స్, జూలై 15 (ఆంధ్రజ్యోతి): పేద విద్యార్థులను ప్రోత్సహించాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని టీపీసీసీ ప్రధానకార్యదర్శి, కార్పొరేటర్ పి.విజయారెడ్డి అన్నారు. పీజేఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో బంజారాహిల్స్ రోడ్డు నెంబర్7లోని గతి పాఠశాలలో విద్యార్థులకు ఆమె సోమవారం బ్యాగులు, పుస్తకాలు పంపిణీ చేశారు. అనంతరం మాట్లాడుతూ రాష్ట్రంలో ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులు కార్పొరేట్ కళాశాలతో అన్నిరంగాల్లో పోటీపడుతున్నాయన్నారు. ఆర్థికంగా వెనుకపడ్డ వారిని ప్రోత్సహించేందుకు పీజేఆర్ ఫౌండేషన్ కృషి చేస్తోందన్నారు. ప్రభుత్వ పాఠశాలలో మౌలిక సదుపాయాల కల్పించే విషయంలో సీఎం రేవంత్ రెడ్డి నిరంతరం శ్రమిస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు, పాఠశాల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



మల్కాజిగిరి ఎంపీ ఈటల రాజేందర్‌ను మర్యాదపూర్వకంగా కలిసిన బీజేపీ సెంట్రల్ జోన్ ఉపాధ్యక్షురాలు జూటూరి కీర్తిరెడ్డి
-బంజారాహిల్స్, జూలై 15(ఆంధ్రజ్యోతి)



సమస్యలను పరిశీలిస్తున్న సీపీఎం నాయకులు

డ్రైనేజీ వ్యవస్థను ఆధునికీకరించండి: సీపీఎం

బోరబండ, జూలై 15 (ఆంధ్రజ్యోతి): పెరిగిన జనాభాకు అనుగుణంగా డ్రైనేజీ వ్యవస్థను ఆధునికీకరించాలని సీపీఎం నగర ప్రధానకార్యదర్శి శ్రీనివాసరెడ్డి అన్నారు. సోమవారం జూబ్లీహిల్స్ జోన్ కమిటీ ఆధ్వర్యంలో కార్మికనగర్ బస్‌స్టాప్ నుంచి ఎస్‌పీఆర్‌హిల్స్ వరకు జరిగిన బస్తీబాట కార్యక్రమంలో పాల్గొని ఆయన మాట్లాడారు. 30 ఏళ్ల క్రితం డ్రైనేజీ పైపులైన్‌లతో అనేక సమస్యలు వస్తున్నాయని, నిత్యం మురుగు రోడ్లపై ప్రవహిస్తూ ప్రజలకు అసౌకర్యంగా మారుతోందన్నారు. ఎస్‌పీఆర్ హిల్స్‌లోని క్రీడా ప్రాంగణానికి చుట్టూ ప్రహరీ నిర్మించి, ఇక్కడ జరుగుతున్న అసాంఘీక కార్యక్రమాలకు అడ్డుకట్ట వేయాలన్నారు. ఈ కార్యక్రమంలో సీపీఎం నాయకులు టి.సాయిశేషగిరిరావు, చంద్రశేఖర్‌రావు, స్వామి, రాపర్తి అశోక్, నరసింహ, దేవదాస్, బాలయ్య తదితరులు పాల్గొన్నారు.

నిమ్స్‌మేలో యువతకు ఉచిత శిక్షణ

యూసుఫ్‌గూడ, జూలై 15 (ఆంధ్రజ్యోతి): ఈనెల 22 నుంచి నిరుద్యోగ యువతకు పలు కోర్సుల్లో ఉచిత శిక్షణ ఇవ్వనున్నట్లు అసోషియేట్ ఫ్యాకల్టీ సభ్యురాలు వి.స్వప్న సోమవారం తెలిపారు. పదో తరగతి నుంచి పీజీ వరకు చదివిన అభ్యర్థులు (వయస్సు 18నుంచి 35సంవత్సరాలు) అర్హులన్నారు. విద్యార్హత పత్రాలతో పాటు ఆధార్‌కార్డు, మూడు పాస్‌పోర్టులు, ఐడీ ప్రూఫ్ ధ్రువీకరణ పత్రాలతో నిమ్స్‌మే క్యాంపస్‌లో సమర్పించాలన్నారు. పూర్తి వివరాలకు డబ్ల్యూడబ్ల్యూడబ్ల్యూ.నిమ్స్‌మే.ఓఆర్‌జీ వెబ్‌సైట్ లేదా 040-23633244-217-218 ఫోన్‌నంబర్‌లో సంప్రదించాలన్నారు.



పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న క్లాసిక్ మిసెస్ ఇండియా రత్న మహెరా

19 నుంచి సిల్క్ ఆఫ్ ఇండియా ప్రదర్శన

బంజారాహిల్స్, జూలై 15 (ఆంధ్రజ్యోతి): బెంగాల్ హ్యాండ్లూమ్ ఆర్ట్ ఆధ్వర్యంలో శ్రీనగర్‌కాలనీ సత్యసాయి నిగమాగమంలో ఈనెల 19 నుంచి సిల్క్ ఆఫ్ ఇండియా ప్రదర్శన జరుగనున్నది. జూబ్లీహిల్స్‌లో సోమవారం జరిగిన ఓ కార్యక్రమంలో ఈ ప్రదర్శన పోస్టర్‌ను క్లాసిక్ మిసెస్ ఇండియా రత్నమహెరా, నిర్వాహకులు సోమనాథ్, అభిజిత్ తదితరులు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా రత్నమహెరా మాట్లాడుతూ భారతీయ సంస్కృతిలో ఫ్యాబ్రిక్ చేనేతకు ప్రత్యేక స్థానం ఉందన్నారు. చేనేత కళాకారులు నేసిన ప్రతి దారం వారి నైపుణ్యానికి అద్దం పడుతుందన్నారు. నిర్వాహకులు సోమనాథ్, అభిజిత్ మాట్లాడుతూ సాంప్రదాయ చేతి పనుల ద్వారా రూపొందించిన ఉత్పత్తులను ప్రదర్శనలో అందుబాటులో ఉంచనున్నట్టు చెప్పారు. అనంతరం చేనేత ఉత్పత్తులతో మోడల్స్ చేసిన వాక్ ఆకట్టుకుంది.

యువత స్వయం ఉపాధికి కృషి

ప్రభుత్వ సలహాదారు మహ్మద్ షబ్బీర్‌అలీ



జ్యోతి వెలిగించి ఉత్సవాలను ప్రారంభిస్తున్న ప్రభుత్వ సలహాదారు మహ్మద్ షబ్బీర్‌అలీ, చిత్రంలో పర్యాటక శాఖ ముఖ్యకార్యదర్శి వాణీప్రసాద్, ఎమ్మెల్సీ సురభి వాణీదేవి

బంజారాహిల్స్, జూలై 15 (ఆంధ్రజ్యోతి): యువతకు స్వయం ఉపాధి అవకాశాలను మెరుగు పర్చడానికి ప్రభుత్వం కృషి చేస్తోందని తెలంగాణ ప్రభుత్వ సలహాదారు మహ్మద్‌అలీ అన్నారు. ప్రపంచ యువజన నైపుణ్య దినోత్సవాన్ని బంజారాహిల్స్‌లోని సేవాలాల్ బంజారాభవన్‌లో రాష్ట్ర ప్రభుత్వరంగ సంస్థ సెట్విన్ ఆధ్వర్యంలో సోమవారం నిర్వహించారు. ముఖ్యఅతిథిగా హాజరైన షబ్బీర్‌అలీ జ్యోతిని వెలిగించి కార్యక్రమాన్ని ప్రారంభించారు. అనంతరం మాట్లాడుతూ సెట్విన్ సంస్థను అన్నిరంగాల్లో అభివృద్ధి చేయడానికి ప్రభుత్వం కృతనిశ్చయంతో ఉందన్నారు. యువత క్రీడలతో పాటు ఇతర రంగాలలో దృష్టిని సారించాలన్నారు. ఎమ్మెల్సీ సురభి వాణీదేవి మాట్లాడుతూ నిరుద్యోగ యువతీ యువకులకు అధునాతన కోర్సులను ప్రవేశపెట్టి శిక్షణ ఇవ్వడం విశేషమన్నారు. రాష్ట్ర యువజన సర్వీసులు, పర్యాటక, సాంస్కృతికశాఖ ముఖ్య కార్యదర్శి వాణీప్రసాద్ మాట్లాడుతూ నాణ్యమైన శిక్షణ అందించి వందలాది మంది నిరుద్యోగయువతీ యువకులు జీవితంలో స్థిరపడేలా కృషి చేయడంలో సెట్విన్ కృషి అభినందనీయమన్నారు. ఎమ్మెల్సీ మీర్ రెహ్మత్ అలీ బేగ్ ఖాద్రి మాట్లాడుతూ సెట్విన్ ఎంతోమందికి ఉద్యోగ, ఉపాధి అవకాశాలను కలిగిందన్నారు. రాష్ట్ర పర్యాటక అభివృద్ధి సంస్థ చైర్మన్ పటేల్ రమేష్‌రెడ్డి మాట్లాడుతూ సీఎం రేవంత్‌రెడ్డి యువతీ యువకుల్లో స్కిల్ డెవలప్మెంట్ కోసం స్కిల్ యూనివర్సిటీలు ఏర్పాటు చేయడం విశేషమన్నారు. రాష్ట్ర స్పోర్ట్స్ అథారిటీ ఆఫ్ తెలంగాణ చైర్మన్ కె.శివరాంరెడ్డి మాట్లాడుతూ యువత సన్మార్గంలో నడుచుకుంటూ అందివచ్చిన ఉద్యోగ, ఉపాధి అవకాశాలను సద్వినియోగం చేసుకుని జీవితంలో స్థిరపడాలన్నారు. సెట్విన్‌కు చెందిన ఫ్యాషన్ డిజైనింగ్ విద్యార్థులు సంప్రదాయ ఫ్యాషన్‌షోతో పాటు సంస్థ బ్యూటీషియన్ విద్యార్థులతో బ్రైడ్స్ ఆఫ్ ఇండియా షో అందరినీ ఆకట్టుకున్నాయి. ఈ సందర్భంగా సంస్థ కొత్తకోర్సులను, ఆన్‌లైన్ తరగతులకు సంబంధించి రూపొందించిన వెబ్ పోర్టల్‌ను ప్రారంభించారు. అనంతరం వివిధ కోర్సులలో ఉత్తమ ప్రతిభ కనబర్చిన విద్యార్థులకు అతిథులు సర్టిఫికేట్లు అందించారు. ఈ కార్యక్రమానికి సెట్విన్ ఎండీ కె.వేణుగోపాలరావు అధ్యక్షతన వహించగా, సెట్విన్ ఎకౌంట్స్ ఆఫీసర్ సురేశ్‌బాబు, తెలంగాణ ఎల్పీజీ డిస్ట్రిబ్యూటర్స్ అసోసియేషన్ అధ్యక్ష, ప్రధానకార్యదర్శులు జగన్మోహన్‌రెడ్డి జువ్వాడి శ్రీచరణ్, కోశాధికారి ఐలిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఆయుర్వేదంలో శస్త్ర చికిత్సల తొలి వైద్యుడు సుశ్రుతుడు

నేషనల్ సుశ్రుత అసోసియేషన్ సభ్యులు



ఆయుర్వేద ఆసుపత్రికి కుర్చీలను అందజేస్తున్న నేషనల్ సుశ్రుత అసోసియేషన్ సభ్యులు

ఎర్రగడ్డ, జూలై 15 (ఆంధ్రజ్యోతి): ఆయుర్వేదంలో శస్త్ర చికిత్సల అనేక పద్ధతులను ప్రపంచానికి అందించిన తొలి వైద్యుడు సుశ్రుతుడు అని నేషనల్ సుశ్రుత అసోసియేషన్ తెలంగాణ గౌరవ అధ్యక్షుడు డాక్టర్ సూర్యపల్లి సారంగపాణి కొనియాడారు. ఫాదర్ ఆఫ్ ప్లాస్టిక్ సర్జన్‌గా గుర్తింపుపొందిన ఆచార్య సుశ్రుతుడు జయంతిని పురస్కరించుకొని, ప్రపంచ ప్లాస్టిక్ సర్జన్స్ డే సందర్భంగా సోమవారం ఎర్రగడ్డలోని ఆయుర్వేద ఆసుపత్రిలో పలు కార్యక్రమాలను నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్లాస్టిక్ సర్జరీకి ఆద్యుడుగా ఫాదర్ ఆఫ్ ప్లాస్టిక్ సర్జన్‌గా ఆచార్య సుశ్రుతుడు గుర్తింపు ప్రపంచం ఎరిగిన సత్యం అని ఆయన అన్నారు. క్రీస్తు పూర్వం 600 సంవత్సరాలకు ముందే ఆయన అనేక శస్త్రచికిత్సలతోపాటు ప్లాస్టిక్ సర్జరీలో శస్త్ర చికిత్సల విధానాలను ఆయన కనుగొన్నారని పేర్కొన్నారు. ఆనాటి మూల సిద్ధాంతాల ఆధారంగానే నేటి ప్లాస్టిక్‌సర్జన్స్ ఆపరేషన్లు చేస్తున్నారని తెలిపారు. శస్త్ర చికిత్సలలో అనేక పద్ధతులను ప్రపంచానికి అందించిన తొలివైద్యుడు సుశ్రుతుడు అని కొనియాడారు. ఈ సందర్భంగా 25 మంది కూర్చోవడానికి వీలుగా ఉండే కుర్చీలను ఆసుపత్రికి నేషనల్ సుశ్రుత అసోసియేషన్ తెలంగాణ విభాగం ఆధ్వర్యంలో అందజేశారు. ఆస్పత్రిలో రోగులకు పండ్లను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో నేషనల్ సుశ్రుత అసోసియేషన్ తెలంగాణ విభాగం అధ్యక్షులు డాక్టర్ సత్యనారాయణ, కోశాధికారి డాక్టర్ వెంకటేశ్వర్లు, కార్యవర్గ సభ్యులు డాక్టర్ జయకృష్ణ, సునీత, కార్తీక్, శ్రీనివాస్, ఆసుపత్రి సూపర్ ఇంటెండెంట్ డాక్టర్ రామచంద్రారెడ్డి, కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ అనసూయ, శల్య విభాగం అధిపతి డాక్టర్ ప్రభాకర, పీజీ విద్యార్థులు, హౌస్ సర్జన్లు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

వడ్డెరలను ఎస్టీ జాబితాలో చేర్చాలి

● వెయ్యి కోట్లతో వడ్డెర కార్పొరేషన్ ఏర్పాటు చేయాలి



నియామకపత్రాలు అందుకున్న వారితో తెలంగాణ వడ్డెర సంక్షేమ సంఘం అధ్యక్షుడు ఎత్తరి మారయ్య, తదితరులు

పంజాగుట్ట, జూలై 15 (ఆంధ్రజ్యోతి): తెలంగాణ రాష్ట్రంలో అత్యంత వెనుకబడిన వడ్డెర సామాజికవర్గాన్ని బీసీ-ఏ జాబితా నుంచి ఎస్టీ జాబితాలోకి చేర్చాలని, వెయ్యి కోట్లతో వడ్డెర కార్పొరేషన్ ఏర్పాటు చేయాలని తెలంగాణ వడ్డెర సంక్షేమసంఘం అధ్యక్షుడు ఎత్తరి మారయ్య డిమాండ్ చేశారు. సోమవారం సోమాజిగూడ ప్రెస్‌క్లబ్‌లో సంఘం రాష్ట్ర స్థాయి సమావేశం జరిగింది. అనంతరం కొత్తగా వివిధ పదవులకు నియమితులైన వారికి నియామక పత్రాలను అందజేశారు. ఈ సందర్భంగా ఎత్తరి మారయ్య మాట్లాడుతూ అన్ని కులాలతో సమానంగా తమ కులానికి ఒక ప్రత్యేక పథకాన్ని పెట్టాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సంఘం ప్రధానకార్యదర్శి ఎస్.ప్రభాకర్, ముఖ్య సలహాదారు ఎం.గండయ్య, కార్యదర్శి ఎస్.వెంకటేష్,రాష్ట్ర యూత్ విభాగం అధ్యక్షుడు కొమ్మ రాజుల శేఖర్, కార్యదర్శి ఇ.రమేష్,ఏ. రాములు, కనకరాజు పాల్గొన్నారు.

పిల్లలకు తల్లిదండ్రులు, ఉపాధ్యాయుల సహకారం అవసరం

ఎర్రగడ్డ, జూలై 15(ఆంధ్రజ్యోతి): అటు తల్లిదండ్రులు, ఇటు ఉపాధ్యాయుల సమష్టి సహకారంతో పిల్లలు ఎంతో అభివృద్ధి చెందుతారని, ఆ లక్ష్యంగా అందరం కలిసి కృషిచేయాలని ఓ ప్రైవేట్ స్కూల్ డైరెక్టర్ ఏ.మధుమతి అన్నారు. సోమవారం ఎర్రగడ్డలోని సంస్కార్ ది లైఫ్ స్కూల్లో పేరెంట్ టీచర్ సమావేశాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో స్కూల్ ఫౌండర్, సీఈవో ఎ.మోహన వంశీ, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

బ్లాక్ మెయిల్ చేస్తున్నారు: రియల్టర్ మహేశ్వర్ రెడ్డి

పంజాగుట్ట, జూలై 15 (ఆంధ్రజ్యోతి): నేషనల్ సొసైటీ ఫర్ హ్యూమన్ రైట్స్ స్వచ్ఛంద సంస్థ ముసుగులో తనను బ్లాక్ మెయిల్ చేస్తూ భయాందోళనకు గురిచేయడమే కాకుండా డబ్బులు ఇవ్వాలని డిమాండ్ చేశారని, తాను ఇవ్వకపోగా తనపై అసత్య ఆరోపణలు చేస్తున్నారని గచ్చిబౌలికి చెందిన రియల్ ఎస్టేట్ వ్యాపారి మహేశ్వర్ రెడ్డి ఆరోపించారు. సోమవారం సోమాజిగూడ ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన సమావేశంలో న్యాయవాదులు బి.వరప్రసాద్, డీవీఎస్‌ప్రసాద్, కేవీ.శేఖర్‌తో కలిసి ఆయన మాట్లాడారు. తనపై కేసులు ఉన్నాయని, పీడీ యాక్ట్ పెట్టారని అసత్య ప్రచారం చేస్తున్నారన్నారు. తనపై నిరాధారమైన నిందలు వేస్తున్న వారిపై చర్య తీసుకోవాలని ఆయన విజ్ఞప్తి చేశారు. వారిని నుంచి తనకు ప్రాణ హాని ఉందని ఆందోళన వ్యక్తం చేశారు.



వనపర్తి జిల్లా చైర్మన్‌గా నియమితులైన ఏ.మౌనికతిరుపతి యాదవ్‌కు నియామక పత్రం అందజేస్తున్న ది నేషనల్ కన్స్యూమర్ రైట్స్ కమిషన్ స్వచ్ఛంద సంస్థ రాష్ట్ర చైర్మన్ చంద్రశేఖర్ గౌడ్

వినియోగదారుల హక్కుల పరిరక్షణకు కృషి

పంజాగుట్ట, జూలై 15 (ఆంధ్రజ్యోతి): తెలంగాణ రాష్ట్రంలో వినియోగదారుల హక్కుల పరిరక్షణకు కృషిచేస్తున్నామని నేషనల్ కన్స్యూమర్ రైట్స్ కమిషన్ స్వచ్ఛంద సంస్థ రాష్ట్ర చైర్మన్ వి.చంద్రశేఖర్‌గౌడ్ అన్నారు. సోమవారం సోమాజిగూడ ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన సంస్థ కార్యక్రమంలో వనపర్తి జిల్లా చైర్మన్‌గా పానగల్ మండలం శాకాపూర్ గ్రామానికి చెందిన ఏ.మౌనికతిరుపతి యాదవ్ ను నియమిస్తూ నియామక పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ త్వరలోనే అన్ని మండల, జిల్లా స్థాయి కమిటీలను ఏర్పాటుచేసి, సంస్థను బలోపేతంచేస్తామని అన్నారు. సంస్థ ఆధ్వర్యంలో గ్రామ, మండల, జిల్లా స్థాయిలో తమ హక్కులపైన వినియోగదారులకు అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంస్థ వైస్ చైర్మన్ వై.గోపీగౌడ్, సుధాకర్, రమేష్, తిరుపతయ్య తదితరులు పాల్గొన్నారు.



మారుతీ నగర్‌లో వివాదాస్పద స్థలంలో నిర్మించిన గోడ

మారుతీ నగర్‌లో అక్రమ నిర్మాణంపై ఫిర్యాదులు

ఖైరతాబాద్, జూలై 15(ఆంధ్రజ్యోతి): గతంలో అక్రమ నిర్మాణమంటూ రెవెన్యూ అధికారులు కూల్చివేసిన వివాదాస్పద స్థలంలో మళ్లీ గోడ నిర్మించడంపై మారుతీనగర్ వాసులు పలు శాఖలకు ఫిర్యాదు చేశారు. మారుతీనగర్‌లో స్థానికులైన గుడిసె వాసులు నడిచేందుకు వీలుగా ఉన్న రహదారిలో దానిని ఆనుకొని ఉన్న యజమాని ఆక్రమించి ప్రహరీ నిర్మించడంపై స్థానికులు మున్సిపల్, రెవెన్యూ, పోలీసులకు ఫిర్యాదు చేయగా వారు వచ్చి దానిని కూల్చివేశారు. కాగా సదరు యజమాని తిరిగి ఆ గోడను పునర్నిర్మించడంతో మారుతీ నగర్ సంక్షేమ సంఘంతో పాటు పలువురు బస్తీ వాసులు రెవెన్యూ, మున్సిపల్ అధికారులకు ఫిర్యాదు చేశారు. ఈ నిర్మాణాన్ని వెంటనే కూల్చివేయాలని స్థానికులు కోరుతున్నారు.

జాతీయ రెజ్లింగ్ పోటీలకు తనీషా, రోషిని



నేషనల్స్‌కు ఎంపికైన రెజ్లర్లు

హైదరాబాద్ (ఆంధ్రజ్యోతి క్రీడాప్రతినిధి): హైదరాబాద్ రెజ్లర్లు తనీషా (50 కిలోలు), సాయి రోషిని (53 కి.) జాతీయ రెజ్లింగ్ చాంపియన్‌షిప్‌కు ఎంపికయ్యారు. యూసఫ్‌గూడలో జరిగిన రాష్ట్రస్థాయి మహిళల-పురుషుల అండర్-23 విభాగంలో తనీషా, రోషిని వారి కేటగిరీల్లో విజేతలుగా నిలిచారు. రాష్ట్ర రెజ్లింగ్ సంఘం చైర్మన్ హంజా బిన్ ఒమర్, జాతీయ మాజీ రెజ్లర్ శ్రీశైలం యాదవ్ విజేతలకు పతకాలు ప్రదానం చేశారు. జాతీయ పోటీలు బిహార్‌లో వచ్చే నెలాఖరులో జరగనున్నాయి. మహిళల్లో కారుణ్య (62కి.), శ్రీవాణి (65కి.), అనూష (68కి.), సిమ్రాన్ (72కి.), పురుషుల్లో దినేష్ సింగ్ (57కి.), సయ్యద్ అబ్బు హురేరా అహ్మద్ (61కి.), ఫరీద్ సొహిల్ (65కి.), నిలేష్‌సింగ్ (70కి.), యశ్ వర్ధన్ యాదవ్ (74కి.), శ్రవణ్ సింగ్ (97కి.), అమర్‌నాథ్ (92కి.) హైదరాబాద్ నుంచి జాతీయ పోటీలకు ఎంపికయ్యారు.

పతకాలు సాధించిన క్రీడాకారులకు సీఎం అభినందన



క్రీడాకారులను అభినందిస్తున్న సీఎం రేవంత్‌రెడ్డి

బర్కత్‌పుర, జూలై 15 (ఆంధ్రజ్యోతి): ఖేలో భారత్ యూత్ గేమ్స్ ఫెడరేషన్ అంతర్జాతీయ చాంపియన్‌షిప్‌లో మెడల్స్ సాధించిన క్రీడాకారులను ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అభినందించారు. క్రీడాకారులు సోమవారం ముఖ్యమంత్రిని కలిశారు. నేపాల్‌లో జరిగిన యూత్ గేమ్స్ ఇంటర్నేషనల్ చాంపియన్‌షిప్ పోటీలలో రాష్ట్రానికి చెందిన క్రీడాకారులు ఎయిర్ రైఫిల్ షూటింగ్‌లో ఆరు బంగారు, రెండు రజిత పతకాలు సాధించారు. సాయిహస్నిక అండర్ - 17 ఎయిర్ రైఫిల్‌లో గోల్డ్, సిల్వర్ మెడల్, సర్దార్ అంగద్ సింగ్ సిద్ధూ అండర్ - 17 ఎయిర్ రైఫిల్‌లో గోల్డ్, సిల్వర్ మెడల్స్ సాధించారు. సురేందర్ అండర్ - 25 పిస్టల్ విభాగంలో గోల్డ్, రాథోడ్ సంతోష్ అండర్ - 30లో బ్రేక్ బారెల్ విభాగంలో గోల్డ్, సిల్వర్ మెడల్, భైరగోని అరుణ్‌కుమార్ ఓపెన్ క్యాటగిరి ఎయిర్ రైఫిల్‌లో గోల్డ్, సిల్వర్ మెడల్ సాధించారు.



రథంలో తిరుగుయాత్రలో ఆలయానికి వస్తున్న జగన్నాథస్వామి

కనులపండువగా జగన్నాథ స్వామి తిరుగుయాత్ర

బంజారాహిల్స్, జూలై 15 (ఆంధ్రజ్యోతి): బంజారాహిల్స్‌లో పూరీ జగన్నాథుడి తిరుగు యాత్ర కనులపండువగా జరిగింది. రథయాత్ర ముగిసిన తరువాత జగన్నాథుడు, బలభద్రుడు, సుభద్రా దేవతా మూర్తులు ఆలయాన్ని వదిలి వనవాస యాత్రకు వెళతారని చరిత్ర చెబుతుంది. ఈ మేరకు బంజారాహిల్స్ పూరీ జగన్నాథుడు సకుటుంబ సపరివారంగా రోడ్డు నెంబర్ 12లోని కనకదుర్గా దేవాలయానికి యాత్రకు వెళ్లారు. అప్పటి నుంచి జగన్నాథ స్వామి ఆలయం మూసి ఉంచారు. సోమవారం రథంపై దేవతావిగ్రహాలను ఊరేగింపుగా తీసుకువచ్చి ఆలయం ప్రతిష్ఠించి పూజాధికాలు నిర్వహించారు. ఈనెల 17 నుంచి భక్తులకు దర్శనమిస్తారు.



రాష్ట్ర బీసీఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్‌గా నియమితులైన నూతి శ్రీకాంత్ గౌడ్‌ను కలిసి అభినందిస్తున్న కాంగ్రెస్ నగర ప్రధాన కార్యదర్శి దూడల రవిగౌడ్, సికింద్రాబాద్ పార్లమెంట్ నియోజకవర్గ మైనార్టీ విభాగం చైర్మన్ మొహ్మద్ మోసిన్‌ఖురేషి, ఎర్రగడ్డ డివిజన్ కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షులు ఎర్ర కృష్ణ కుమార్, సత్యనారాయణ తదితరులు
- ఎర్రగడ్డ, జూలై 15, ఆంధ్రజ్యోతి



ఎమ్మెల్యే దానం నాగేందర్ తరపున విద్యార్థులకు బూట్లు పంపిణీ చేసిన కాంగ్రెస్ నేతలు

పేద విద్యార్థులకు బూట్లు పంపిణీ

ఖైరతాబాద్, జూలై 15 (ఆంధ్రజ్యోతి): ఖైరతాబాద్‌లోని ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న పేద విద్యార్థులందరికీ ఎమ్మెల్యే దానం నాగేందర్ తరపున బూట్లు పంపిణీ చేస్తున్నారు. సోమవారం ఖైరతాబాద్‌లోని ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు కాంగ్రెస్ నాయకులు బూట్లను పంపిణీ చేశారు. కాంగ్రెస్ సీనియర్ నాయకులు లక్ష్మణ్‌యాదవ్, మహేందర్ బాబు, మహేష్‌యాదవ్, ప్రవీణ్, సురేందర్, శ్యాం, అజయ్ కలిసి విద్యుర్థులకు షూస్‌ను అందజేశారు.



ఖైరతాబాద్ ఇందిరానగర్‌కాలనీలో ఆలంల వద్ద ప్రార్థనలు చేసిన కాంగ్రెస్ మైనారిటీ చైర్మన్ షేక్ సలీం తదితరులు

ఆలంల వద్ద విద్యుత్ వెలుగులు

ఖైరతాబాద్, జూలై 15 (ఆంధ్రజ్యోతి): మొహర్రం సందర్భంగా పలు ప్రాంతాల్లో ఏర్పాటైన ఆలంల వద్ద జీహెచ్‌ఎంసీ విద్యుత్ వెలుగులను ఏర్పాటు చేసింది. ఆదివారం ఖైరతాబాద్‌లోని ఓల్డ్ సీబీబీ క్వార్టర్స్ ఇందిరానగర్ కాలనీ, బీజేఆర్‌నగర్, ఎంఎస్ మక్తా తదితర ప్రాంతాల్లోని ఆలంల వద్ద, మొహర్రం రోజున పెద్ద ఎత్తున ఊరేగింపులు వచ్చే గ్రంథాలయ చౌరస్తాలోని దర్గా వద్ద ఎల్‌ఈడీ లైట్లను ఏర్పాటు చేశారు. కార్పొరేటర్ విజయారెడ్డి చొరవతో లైట్లు ఏర్పాటు చేసి రోజూ ఆలంల వద్ద ఆటలు, ప్రార్థనలు చేస్తున్నామని ఖైరతాబాద్ మైనారిటీ విభాగం చైర్మన్ షేక్‌సలీం తెలిపారు.

బీఎల్‌ఎఫ్ రాష్ట్ర కన్వీనర్ వెంకట్‌పై అక్రమ కేసును ఎత్తివేయాలి

పంజాగుట్ట, జూలై 15 (ఆంధ్రజ్యోతి): ప్రజాకవి, సామాజిక ఉద్యమకారుడు, బహుజన లెఫ్ట్ ఫ్రంట్(బీఎల్‌ఎఫ్) రాష్ట్ర కన్వీనర్ దండి వెంకట్‌పై నిజామాబాద్ పోలీసులు పెట్టిన అక్రమ కేసును ఎత్తివేయాలని బహుజన లెఫ్ట్ ఫ్రంట్ రాష్ట్ర చైర్మన్ నల్లా సూర్యప్రకాశ్ డిమాండ్ చేశారు. సోమవారం సోమాజిగూడ ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన సమావేశంలో బాధితులు దండి వెంకట్, మహిళా విభాగం అధ్యక్షురాలు సబ్బని లతలతో కలిసి ఆయన మాట్లాడారు. బహుజన శ్రామిక ప్రజలకు అండగా ఉంటూ కొన్ని సంవత్సరాలుగా హక్కుల కోసం ఉద్యమిస్తున్న వెంకట్‌పై గతనెల 27న నిజామాబాద్ జిల్లా కేంద్రం ఓ మహిళ ఇంటికి భార్యతో కలిసి వెళ్లాడని అన్నారు. ఆమెతో మాట్లాడుతున్న సమయంలో మఫ్టీలో వచ్చిన ఎస్ఐ ప్రవీణ్, సిబ్బంది దండి వెంకట్‌ను అక్కడ నుంచి పీఎస్‌కు తీసుకెళ్లి, అక్రమ కేసు నమోదు చేశారని ఆరోపించారు. ఈ విషయమై రాష్ట్ర ఉన్నత న్యాయస్థానాన్ని ఆశ్రయించడం జరిగింది అన్నారు. ఈ సమావేశంలో ఫ్రంట్ నాయకులు జి.రవి, ఎస్.వెంకటస్వామి, కె.పర్వతాలు, తదితరులు పాల్గొన్నారు.

బస్తీ అధ్యక్షుడి తొలగింపు.. త్వరలో ఎన్నికలు

బంజారాహిల్స్, జూలై 15 (ఆంధ్రజ్యోతి): సమస్యలను పరిష్కరించకుండా కాలయాపన చేస్తున్న బీజేఆర్ బస్తీ అధ్యక్షుడు నల్లపు యాదగిరిని తొలగించారు. త్వరలోనే ఎన్నికలు నిర్వహించాలని బస్తీవాసులు తీర్మానించుకున్నారు. ఫిలింనగర్ బీజేఆర్‌నగర్ కమ్యూనిటీహాల్‌లో సమావేశమైన బస్తీవాసులు స్థానిక సమస్యల గురించి చర్చించుకున్నారు. ఈ సమావేశంలో ఎస్ మధుకర్, నరసింహ, నడిమింటి కృష్ణ, దామోదర్‌శ్యామ్, బలరాజ్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

ఆర్వోబీల వద్ద నీరు నిలువకుండా చర్యలు తీసుకోవాలి : దక్షిణ మధ్య రైల్వే జీఎం

హైదరాబాద్, జూలై 15 (ఆంధ్రజ్యోతి): రోడ్డు ఓవర్ బ్రిడ్జ్, రోడ్డు అండర్ బ్రిడ్జ్‌ల దగ్గర నీరు నిలువకుండా చర్యలు తీసుకోవాలని దక్షిణ మధ్య రైల్వే జనరల్ మేనేజర్ అరుణ్ కుమార్ జైన్ అన్నారు. సోమవారం సికింద్రాబాద్ రైల్ నిలయంలో అదనపు జనరల్ మేనేజర్ ఆర్.ధనంజయులుతో కలిసి వివిధ శాఖాధిపతులతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమావేశం అయ్యారు. దక్షిణ మధ్య రైల్వే పరిధిలోని ఆర్వోబీ, ఆర్‌యూబీల భద్రతకు ప్రాధాన్యత ఇవ్వాలని అధికారులను ఆదేశించారు. ప్రస్తుతం కురుస్తున్న వర్షాలకు నీరు వీటి దగ్గర చేరే అవకాశం ఉందని, నీరు నిలువకుండ ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తూ చర్యలు తీసుకోవాలని అన్నారు. నీరు వెళ్లేందుకు ప్రత్యేక డ్రైవ్‌లు ఏర్పాటు చేయాలని, నీటి పంపింగ్ వ్యవస్థలను అందుబాటులో ఉండేలా చూడాలని ఆదేశించారు. భద్రతకు సంబంధించి 24 గంటలు ప్రత్యేక నిఘా ఉంచాలని సూచించారు. ఈ సమావేశానికి సికింద్రాబాద్, హైదరాబాద్, విజయవాడ, గుంతకల్లు, గుంటూరు, నాందేడ్ డివిజనల్ రైల్వే మేనేజర్లు హాజరయ్యారు.

మహిళలు స్వయంశక్తితో ఆర్థికంగా ఎదగాలి

● ఎమ్మెల్యే శ్రీగణేష్



కాకాగూడలో ప్రజా సమస్యలు అడిగి తెలుసుకుంటున్న ఎమ్మెల్యే శ్రీగణేష్

మారేడుపల్లి, జూలై 15 (ఆంధ్రజ్యోతి): కంటోన్మెంట్ బోర్డు ఐదో వార్డు పరిధిలోని కాకాగూడ గడ్డమీది బస్తీ మహిళా కాంగ్రెస్ అధ్వర్యంలో సోమవారం ఏర్పాటు చేసిన సమావేశానికి కంటోన్మెంట్ నియోజకవర్గ ఎమ్మెల్యే శ్రీగణేష్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా బస్తీలో శ్రీగణేష్ పర్యటించి ప్రజా సమస్యలు అడిగి తెలుసుకున్నారు. డ్రైనేజీ, సీసీ రోడ్లు అభివృద్ధి చేయాలని, సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలని, కొంతమంది ఆకతాయిలు బస్తీలో గంజాయి తాగుతూ ఇబ్బంది పెడుతున్నారని మహిళలు శ్రీగణేష్ దృష్టికి తీసుకువచ్చారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ బహిరంగ ప్రదేశాలలో మద్యం సేవించిన వారిపై చర్యలు తీసుకోవాలని పోలీస్ అధికారులను ఆదేశించారు. అదే విధంగా మహిళలందరూ స్వయం శక్తితో ఎదిగే విధంగా ఎల్లప్పుడూ తన సహాయ సహకారాలు ఉంటాయని భరోసా కల్పించారు. తన దృష్టికి తీసుకువచ్చిన సమస్యలన్నింటినీ పరిష్కరిస్తానని స్థానికవాసులకు చెప్పారు. అంతకు ముందు మహిళా కాంగ్రెస్ నాయకులు శ్రీగణేష్‌ను అభినందిస్తూ సత్కరించారు. ఈ కార్యక్రమంలో శ్యామల, తిరుమల, రజని, పద్మ, రేపల్లె వెంకటేశ్వర్లు, మహిళలు పాల్గొన్నారు.

రైల్వే స్టేషన్‌లో వ్యక్తి మృతి



సికింద్రాబాద్ రైల్వే స్టేషన్, జూలై 15 (ఆంధ్రజ్యోతి): రైల్వే స్టేషన్‌లో పడుకున్న వ్యక్తి అనారోగ్యంతో మృతి చెందాడు. సికింద్రాబాద్ రైల్వే హెడ్ కానిస్టేబుల్ శ్రీనివాస్ తెలిపిన వివరాల ప్రకారం.. బీహార్‌కు చెందిన రామలాల్ (29) ఊరెళదామని సికింద్రాబాద్ రైల్వే స్టేషన్ ప్లాట్ ఫాం నెంబరు 2లో కూర్చొని విశ్రాంతి తీర్చుకునేందుకు పడుకున్నాడు. పడుకున్న వ్యక్తి అలాగే చనిపోవడంతో ఈ విషయాన్ని గమనించిన రైల్వే పోలీసులు మృతదేహాన్ని గాంధీ మార్చురీకి తరలించారు. మృతుడు అనారోగ్యంతో మరణించాడని రైల్వే పోలీసులు భావిస్తున్నారు. కేసు నమోదుచేసుకున్న పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

రైలు ఢీకొని..



రైలు పట్టాలు దాటుతున్న గుర్తుతెలియని వ్యక్తిని రైలు ఢీకొనడంతో అతను అక్కడికక్కడే మరణించిన ఘటన గుండ్లపోచంపల్లి ఏరియాలో జరిగింది. సికింద్రాబాద్ రైల్వే కానిస్టేబుల్ డెవిడ్ రాజు తెలిపిన వివరాల ప్రకారం.. గుండ్లపోచంపల్లి సమీపంలో గుర్తుతెలియని 25ఏళ్ల వ్యక్తి సోమవారం రైలుపట్టాలు దాటుతుండగా ఆ సమయంలో అటుగా వచ్చిన రైలు ఢీకొట్టడంతో బలమైనగాయాలతో అక్కడికక్కడే మరణించాడు. సమాచారం అందుకున్న రైల్వే పోలీసులు ఘటనా స్థలానికి చేరుకుని మృతదేహాన్ని గాంధీ మార్చురీకి తరలించారు. కేసు నమోదు చేసుకున్న పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.



విరాళం అందజేస్తున్న ర్యాల రాజేందర్ యాదవ్

ఆలయ అభివృద్ధికి విరాళం అందజేత


చిలకలగూడ, జూలై 15 (ఆంధ్రజ్యోతి): చిలకలగూడ, దోబీఘాట్ ఆలయ అభివృద్ధి, మరమ్మతుల నిమిత్తం ర్యాల అడవయ్య ట్రస్ట్, వ్యవస్థాపక అధ్యక్షుడు ర్యాల రాజేందర్ యాదవ్ 20వేల రూపాయల నగదును రజక సంఘం ప్రతినిధులకి విరాళంగా సోమవారం అందజేశారు. మెట్టుగూడలో నిర్వహించిన కార్యక్రమంలో రాజేందర్ మాట్లాడుతూ సామాజిక కార్యక్రమాలతోపాటు ఆలయాల అభివృద్ధికి తోడ్పడడం ట్రస్ట్ ప్రధాన లక్ష్యమని, బోనాల పండుగ ఘనంగా నిర్వహించాలని తెలిపారు. కార్యక్రమంలో రజక సంఘం అధ్యక్షుడు ఉమాకాంత్, ప్రధాన కార్యదర్శి రమేష్, ప్రతినిధులు వెంకటేష్, శంకర్, రవీందర్ పాల్గొన్నారు.



సీఎంఆర్ పాఠశాల ముందు ఉన్న ప్రధాన రహదారిలో గుంతలుపడిన రోడ్లు

రోడ్లకు మరమ్మతులు చేయాలి

బోయిన్‌పల్లి, జూలై 15 (ఆంధ్రజ్యోతి): సార్వత్రిక ఎన్నికల ముందు కంటోన్మెంట్ నియోజకవర్గం పరిధిలో రోడ్లను రీకార్పెట్ చేసినప్పటికీ బోయిన్‌పల్లిలోని వివిధ ప్రాంతాల్లో ప్రస్తుతం అవి శిథిలావస్థలో ఉండి గుంతలు పడ్డాయి. కంటోన్మెంట్ 6వ వార్డు పరిధిలోని సీతారాంపురం సీఎంఆర్ పాఠశాల, ఇతర ప్రదేశాల సమీపంలో ఇటువంటి గుంతలు కనిపిస్తాయి. ఈ గుంతల కారణంగా చిన్నపాటి వర్షం పడిందంటే చాలు దెబ్బతిన్న రోడ్లలో ఉన్న గుంతలు కనిపించకపోవడంతో పాఠశాలలకు వెళ్ళివచ్చే క్రమంలో విద్యార్థులు ప్రమాదాలకు గురికావలసి వస్తుంది. అధికారులు స్పందించి వీలైనంత త్వరితగతిన రోడ్లకు మరమ్మతులు చేయాలని విద్యార్థుల తల్లితండ్రులు అధికారులకు విజ్ఞప్తి చేస్తున్నారు.



కంటోన్మెంట్ ఒకటో వార్డు పరిధిలోని చింతలబస్తీలో కమిటీ హాల్ స్లాబ్‌కు బీటలు

బీటలువారిన కమిటీ హాల్ స్లాబ్

● కాంట్రాక్టర్, అధికారుల నిర్లక్ష్యమే కారణం అంటున్న స్థానికులు

బోయిన్‌పల్లి, జూలై 15 (ఆంధ్రజ్యోతి): కంటోన్మెంట్ బోర్డు అధికారుల నిర్లక్ష్యం, కాంట్రాక్టర్ల కక్కుర్తి బయటపడింది. 30లక్షల రూపాయలకు పైగా కంటోన్మెంట్ బోర్డు నిధులతో కంటోన్మెంట్ నియోజకవర్గం పరిధిలోని 1వ వార్డు పరిధిలో గల చింతల్ బస్తీలో నూతనంగా కమిటీ హాల్‌ను నిర్మిస్తున్నారు. ఈ నిర్మాణ పనులలో భారీ అవినీతి జరిగిందని, అందుకే నిర్మాణంలో ఉన్న స్లాబ్ బీటలువారి కూలేందుకు సిద్ధంగా ఉందని స్థానికులు మండిపడుతున్నారు. దీని నిర్మాణం కోసం కంటోన్మెంట్ బోర్డు మాజీ సభ్యులు, మాజీ మంత్రి మల్లారెడ్డితోపాటు వివిధ పార్టీల నాయకులు అందరూ తమవంతు సహాయ సహకారాలు, కృషితో స్థానికుల సౌకర్యార్థం కమ్యూనిటీహాల్‌ను లక్షల రూపాయల వ్యయంతో నిర్మాణం చేపట్టారు. కానీ నిర్మాణం ప్రారంభించిన నాలుగు రోజులకే ఒక శ్లాబ్ బీటలువారింది. అధికారుల నిర్లక్ష్యం, కాంట్రాక్టర్ల కక్కుర్తి, ప్రజాధనం వృధా అవుతుందని, దీనిపైన సరైన విచారణ జరిపించాలని స్థానికులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. దీనిపైన సంబంధిత కంటోన్మెంట్ బోర్డు ఇంజనీర్ ఫణికుమార్‌ను ఆంధ్రజ్యోతి ప్రతినిధి ఫోన్‌లో వివరణ కోరగా, తన ఫోన్ నెంబర్ ఇదికాదని పొంతనలేని సమాధానం చెబుతూ ఫోన్ కట్ చేయడం గమనార్హం. ఇంత జరుగుతున్నా సైలెంట్‌గా ఉన్న అధికారులు, కొందరు స్థానిక ప్రజాప్రతినిధులు, మాజీలపైన అనుమానాలు వ్యక్తమవుతున్నాయని స్థానికులు చెబుతున్నారు.

ఐడీడీఎంపీ సీట్లకు డిమాండ్

- జేఎన్‌టీయూలో ముగిసిన కౌన్సెలింగ్
- ఎంసెట్ అభ్యర్థుల కన్నా జేఈఈ ర్యాంకర్లే అధికంగా మొగ్గు
- బ్రాండ్ వాల్యూతో అభ్యర్థుల్లో యమ క్రేజ్: డైరెక్టర్



కౌన్సెలింగ్‌లో పాల్గొన్న అభ్యర్థులు, అధికారులు

హైదరాబాద్‌సిటీ, జూలై 15 (ఆంధ్రజ్యోతి): జేఎన్‌టీయూలో ఇంటిగ్రేటెడ్ డబుల్ డిగ్రీ ప్రోగ్రాం (ఐడీడీఎంపీ)కు అనూహ్య స్పందన లభించింది. సోమవారం యూనివర్సిటీ అడ్మిషన్ విభాగంలో నిర్వహించిన కౌన్సెలింగ్‌కు అభ్యర్థులు పోటెత్తారు. మొత్తం నాలుగు కోర్సుల్లో 80 సీట్లకు 299 మంది అభ్యర్థులు దరఖాస్తు చేసుకోగా, కౌన్సెలింగ్ కోసమని తల్లిదండ్రులు కూడా అభ్యర్థుల వెంటరావడంతో క్యాంపస్ కిటకిటలాడింది. ఐదేళ్లలో జేఎన్‌టీయూ బీటెక్, స్వీడన్‌లో ఎంఎస్ పూర్తి చేసుకునే అవకాశం ఉండడమే ఈ డిమాండ్‌కు కారణంగా తెలుస్తోంది. స్వీడన్‌లోని బ్లెకింగ్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ (బీటీహెచ్)తో చేసుకున్న అవగాహన ఒప్పందం (ఎంఓయూ) మేరకు ఇంటిగ్రేటెడ్ డబుల్ డిగ్రీ మాస్టర్స్ ప్రోగ్రాం (ఐడీడీఎంపీ)ను జేఎన్‌టీయూ పదేళ్లుగా నిర్వహిస్తోంది. కంప్యూటర్ సైన్స్ అండ్ ఇంజనీరింగ్, ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్, సాఫ్ట్‌వేర్ ఇంజనీరింగ్, ఈసీఈ కోర్సుల్లో 20 సీట్ల చొప్పున మొత్తం 80 సీట్లుండగా, వీటిలో 30 శాతం సీట్లు జేఈఈ ర్యాంకర్లతో, 70 శాతం సీట్లు ఎంసెట్ ర్యాంకర్లతో భర్తీ చేశారు. ఐదేళ్ల ఐడీడీఎంపీ కోర్సులో చేరే విద్యార్థులు మూడున్నరేళ్ల పాటు జేఎన్‌టీయూలో, ఏడాదిన్నర పాటు స్వీడన్‌లోని బ్లెకింగ్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ (బీటీహెచ్) యూనివర్సిటీలో చదువుకోవాల్సి ఉంటుంది. ఇంటిగ్రేటెడ్ ప్రోగ్రామ్ వలన విదేశాల్లో ఎంఎస్ చేయాలనుకునే విద్యార్థులకు ఏడాది సమయం ఆదా అవుతుంది. అలాగే, బీటెక్ తరవాత విదేశాల్లో ఎంఎస్ చేసేందుకు అయ్యే ఖర్చుతో పోల్చితే అతితక్కువ వ్యయంతో స్వీడన్‌లో ఎంఎస్‌ను పూర్తిచేసేందుకు వీలవుతుందని అధికారులు తెలిపారు. ఐడీడీఎంపీ కోర్సు పూర్తిచేసిన వారికి స్వీడన్‌లో ఉద్యోగం చేసేందుకు వీలుగా బీటీహెచ్ యూనివర్సిటీ నుంచి ఎంఎస్ సర్టిఫికెట్ ఇస్తుండగా, ఇండియాకు వచ్చి ఉద్యోగం చేయాలనుకునే వారికి జేఎన్‌టీయూ నుంచి బీటెక్‌తో పాటు ఎంటెక్ సర్టిఫికెట్ కూడా అందిస్తుండడం విశేషం.

జేఎన్‌టీయూ బ్రాండ్‌తో అభ్యర్థుల్లో క్రేజ్

జేఎన్‌టీయూకు ఉన్న బ్రాండ్ వాల్యూ అభ్యర్థులను, వారి తల్లిదండ్రులను విశేషంగా ఆకర్షిస్తోందని అడ్మిషన్స్ డైరెక్టర్ జి.కృష్ణమోహనరావు తెలిపారు. ఈ క్రమంలోనే ఐడీడీఎంపీ ప్రోగామ్ సీట్లకు గతంలో ఎన్నడూ లేనంతగా డిమాండ్ పెరిగిందన్నారు. ఎంసెట్ అభ్యర్థులకన్నా జేఈఈ అభ్యర్థులే ఎక్కువగా ఈ కోర్సుల పట్ల మొగ్గుచూపారని, ప్రత్యేకించి కొందరు అభ్యర్థులతలు కంప్యూటర్స్ కన్నా ఈసీఈ కోర్సుకు మొదటి ప్రాధాన్యత ఇచ్చారని వెల్లడించారు. ఎంసెట్ కేటగిరీలో మొదటి సీటు 6వేల ర్యాంక్ అభ్యర్థి తీసుకున్నారని, 4లక్షల లోపు జేఈఈ ర్యాంకు అభ్యర్థులతో సీట్లన్నీ భర్తీ అయినట్లు చెప్పారు. కౌన్సెలింగ్ ప్రక్రియను రెక్టార్ విజయకుమార్ రెడ్డి పర్యవేక్షించారు. కార్యక్రమంలో అడ్మిషన్ల విభాగం డిప్యూటి డైరెక్టర్ సైదానాయక్, స్వీడన్ యూనివర్సిటీ ఇంటర్నేషనల్ అఫైర్స్ డైరెక్టర్ గురుదత్, కోఆర్డినేటర్ ఫణిశేఖర్ తదితరులు పాల్గొన్నారు.



మెడల్స్ సాధించిన క్రీడాకారులను అభినందిస్తున్న సీఎం రేవంత్‌రెడ్డి

క్రీడాకారులకు ముఖ్యమంత్రి అభినందనలు

బర్కత్‌పుర, జూలై 15 (ఆంధ్రజ్యోతి): ఖేలో భారత్ యూత్ గేమ్స్ ఫెడరేషన్ అంతర్జాతీయ ఛాంపియన్‌షిప్‌లో మెడల్స్ సాధించిన క్రీడాకారులను ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అభినందించారు. క్రీడాకారులు సోమవారం ముఖ్యమంత్రిని కలిశారు. నేపాల్‌లో జరిగిన యూత్ గేమ్స్ ఇంటర్నేషనల్ ఛాంపియన్‌షిప్ పోటీలలో రాష్ట్రానికి చెందిన క్రీడాకారులు ఎయిర్ రైఫిల్ షూటింగ్‌లో ఆరు బంగారు, రెండు రజిత పతకాలు సాధించారు. సాయిహస్నిక అండర్ - 17 ఎయిర్ రైఫిల్‌లో గోల్డ్, సిల్వర్ మెడల్, సర్దార్ అంగద్ సింగ్ సిద్దూ అండర్ - 17 ఎయిర్ రైఫిల్‌లో గోల్డ్, సిల్వర్ మెడల్స్ సాధించారు. సురేందర్ అండర్ - 25 పిస్టల్ విభాగంలో గోల్డ్, రాథోడ్ సంతోష్ అండర్ - 30లో బ్రేక్ బారెల్ విభాగంలో గోల్డ్, సిల్వర్ మెడల్, బైరగోని అరుణ్‌కుమార్ ఓపెన్ క్యాటగిరి ఎయిర్ రైఫిల్‌లో గోల్డ్, సిల్వర్ మెడల్ సాధించారు.



బౌద్ధనగర్ ప్రజాపాలన కేంద్రం వద్ద బారులుతీరిన ప్రజలు

ప్రజాపాలన కేంద్రం వద్ద మరో కౌంటర్ ఏర్పాటు చేయాలి

బౌద్ధనగర్, జూలై 15 (ఆంధ్రజ్యోతి): గృహజ్యోతి పథకంలో దరఖాస్తుదారుల లోపల సవరణకు ప్రభుత్వం మరో అవకాశం ఇవ్వటంతో ప్రజాపాలన కేంద్రాల వద్ద ప్రజలు బారులు తీస్తున్నారు. విద్యుత్ బిల్లులు సున్నా రావటానికి, గ్యాస్ సిలిండర్‌కు సంబంధించి బ్యాంక్‌లో ఐదు వందల రూపాయలు జమకావటానికి ఇటీవల చాలామంది గృహజ్యోతి పథకంలో దరఖాస్తులు చేసుకున్నారు. అయితే చాలామందికి జీరో కరెంట్‌బిల్లు, బ్యాంక్‌లో సిలిండర్‌కు సంబంధించి బ్యాంక్‌లో జమకావటంలేదు. ఈ విషయాన్ని అధికారులు, ప్రజాప్రతినిధులు ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లటంతో లోపల సవరణకు మరో అవకాశం ఇచ్చింది. దీంతో ప్రజాపాలన కేంద్రాలు దరఖాస్తుదారులతో కిటకిటలాడుతున్నాయి. బౌద్ధనగర్ జీహెచ్‌ఎంసీ కమ్యూనిటీ హాలులో ఏర్పాటుచేసిన ప్రజాపాలన కేంద్రంలో లోపాలను సవరించుకోవటానికి అధిక సంఖ్యలో దరఖాస్తుదారులు వస్తున్నారు. అయితే ఒక్క కౌంటర్ మాత్రమే ఉండటంతో వృద్ధులు, మహిళలు ఇబ్బందులు పడుతున్నారు. గంటల తరబడి క్యూలో నిలబడి ఉండాల్సి వస్తుందని వారు వాపోతున్నారు. దరఖాస్తు చేయటానికి ఒక్క సిస్టమ్ మాత్రమే ఉందని, దీంతో నమోదుకు చాలా ఆలస్యం అవుతుందని వారు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా స్థానిక ఎమ్మెల్యే, అధికారులు స్పందించి మరో కౌంటర్‌ను ఏర్పాటు చేయాలని వారు విజ్ఞప్తి చేస్తున్నారు.



విద్యార్థులకు సూచనలిస్తున్న కార్పొరేటర్ కందిశైలజ

పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలి

కార్పొరేటర్ కందిశైలజ

బౌద్ధనగర్, జూలై 15 (ఆంధ్రజ్యోతి): పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకుంటే దోమలను నివారించవచ్చునని బౌద్ధనగర్ డివిజన్ కార్పొరేటర్ కందిశైలజ అన్నారు. సోమవారం పార్శిగుట్ట, వారాసిగూడ తదితర ప్రాంతాల్లో పలు పాఠశాలల్లో నిర్వహించిన ఫ్రైడే - డ్రై డే కార్యక్రమంలో ఆమె ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. నీటి నిల్వ ఉండే ప్రాంతాలను ఎప్పటికప్పుడు శుభ్రపరుచుకోవాలని, దోమల రాకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో రెడ్‌క్రాస్ ఆస్పత్రి వైద్యురాలు ఎలిజబెత్, మలేరియా విభాగం అధికారులు పాల్గొన్నారు. అనంతరం ఎల్.నారాయణనగర్, న్యూఅశోక్‌నగర్ తదితర ప్రాంతాల్లో అధికారులతో కలిసి కార్పొరేటర్ కందిశైలజ పర్యటించారు. రాత్రి కురిసిన భారీవర్షంతో ఆయా ప్రాంతాల్లో ఇబ్బందులు, సమస్యలను అడిగి తెలుసుకున్నారు.



స్కందగిరి దేవాలయంలో వారాహి అమ్మవారి ప్రత్యేక పూజలో పాల్గొన్న లష్కర్ జిల్లా సాధన సమితి అధ్యక్షులు గుర్రం పవన్‌కుమార్ దంపతులు

- పద్మారావునగర్, ఆంధ్రజ్యోతి

సీఎస్‌ఐఆర్ ల్యాబొరేటరీస్ ఆధ్వర్యంలో వన్ వీక్.. వన్ థీమ్ సదస్సు

తార్నాక, జూలై 15 (ఆంధ్రజ్యోతి): రసాయన రంగంలో సాధించిన వినూత్న విధానాలు, సాంకేతిక పురోగతిని ప్రదర్శించడానికి సీఎస్‌ఐఆర్ ల్యాబొరేటరీస్ ఆధ్వర్యంలో వన్ వీక్ వన్ థీమ్ సదస్సును సోమవారం తార్నాకలోని ఐఐసీటీ ఆడిటోరియంలో ఘనంగా ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి బల్క్ డ్రగ్ మ్యానుఫ్యాక్చరర్స్ అసోసియేషన్ ఆఫ్ ఇండియా (బీడీఎంఏ) అధ్యక్షుడు ఆర్.కె అగర్వాల్ ముఖ్య అతిథిగా హాజరై కెమికల్ రంగంలో భారతదేశం సాధించిన విజయాలను శాస్త్రవేత్తలకు, పరిశోధనా విద్యార్థులకు వివరించారు. కెమికల్ రంగంలో రోజురోజుకు విప్లవాత్మకమైన మార్పులు వస్తున్నాయని, వాటికి అనుగుణంగా శాస్త్రవేత్తలు, పరిశోధనా విద్యార్థులు పారిశ్రామికవేత్తలతో సమన్వయం చేసుకుని నూతన ఆవిష్కరణల దిశగా కృషి చేయాలని సూచించారు. విద్యార్థులు కళాశాల స్థాయి నుంచే రసాయన రంగంలో జరిగే ప్రయోగాలు, అభివృద్ధి పట్ల అవగాహన కలిగించేందుకు వన్ వీక్ వన్ థీమ్ సదస్సులో విద్యార్థులకు ఇంటరాక్టివ్, ల్యాబ్ టూర్‌కు అవకాశం కల్పించామని అన్నారు. ఈ కార్యక్రమంలో సీఎస్‌ఐఆర్ డైరెక్టర్ డా.శ్రీరామ్, ఐఐసీటీ డైరెక్టర్ డా.శ్రీనివాస్ రెడ్డి, ల్యాబ్ డైరెక్టర్లు డా.కె.శ్రీనివాస్, డా.ఏ.తివారీ, కాస్మిక్ ఇండస్ట్రీస్ డైరెక్టర్ ప్రొ. జావేద్ ఇక్బాల్ పాల్గొన్నారు.

ఈనెల 19న ఈసీఐఎల్ నుంచి అరుణాచలానికి ఆర్టీసీ ప్రత్యేక బస్సు

ఏఎస్‌రావునగర్, జూలై 15 (ఆంధ్రజ్యోతి): పవిత్ర పుణ్యక్షేత్రమైన అరుణాచలంకు ఈసీఐఎల్(కుషాయిగూడ) నుంచి ప్రత్యేక ఆర్టీసీ బస్సు నడపనున్నట్లు కుషాయిగూడ డిపో మేనేజర్ పి.చంద్రకాంత్ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈనెల 19న సాయంత్రం 7గంటలకు ఈ బస్సు ఈసీఐఎల్ నుంచి బయలుదేరి నాగారం, నేరేడ్‌మెట్, మల్కాజిగిరి, తార్నాక, ఎంజీబీఎస్ మీదుగా కాణిపాకం, గోల్డెన్‌టెంపుల్ దర్శనం అనంతరం పౌర్ణమి రోజున 21న ఉదయం అరుణాచలం చేరుకుని భక్తుల గిరిప్రదక్షిణం పూర్తిచేసుకుని అదే రోజు సాయంత్రం అక్కడి నుంచి తిరిగి బయలుదేరి, 22న ఉదయం బస్సు ఈసీఐఎల్‌కు చేరుకుంటుందని డీఎం తెలిపారు. ఈ ప్రత్యేక బస్సులో ఒక్కొక్కరికి (పిల్లలు/పెద్దలు)టికెట్ ధర రూ.3790లుగా నిర్ణయించారని పేర్కొన్నారు. దర్శనం, భోజనం, వసతి ఖర్చులు ప్రయాణికులే భరించుకోవాలని తెలిపారు. ఆసక్తిగల ప్రయాణికులు టికెట్స్ బుకింగ్ కోసం ఆన్‌లైన్‌లో డబ్ల్యుడబ్ల్యుడబ్ల్యు. టీజీఎస్‌ఆర్‌టీసీఆన్‌లైన్.ఇన్‌లో గానీ, ఈసీఐఎల్ బస్‌టర్మినల్, నేరేడ్‌మెట్, నాగారం, మల్కాజిగిరిలోని ఏటీబీ ఏజెంట్ కౌంటర్‌లలో సంప్రదించి టికెట్ బుక్ చేసుకోవాలన్నారు.

దోమల నివారణపై అవగాహన కార్యక్రమం

మౌలాలి, జూలై 15 (ఆంధ్రజ్యోతి): ఇంటితో పాటు పరిసరాల పరిశుభ్రతకు ప్రతి ఒక్కరూ ప్రాధాన్యం ఇవ్వాలని, అప్పుడే దోమల నివారణ సాధ్యమని మౌలాలి డివిజన్ కార్పొరేటర్ సునీతా యాదవ్ పేర్కొన్నారు. సోమవారం డివిజన్‌లోని ఓల్డ్ సఫిల్‌గూడగల ప్రభుత్వ ప్రైమరీ స్కూల్‌లో ఎంటామాలజీ, పారిశుధ్య విభాగం ఆధ్వర్యంలో దోమల ద్వారా సంక్రమించే వ్యాధులపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ గోపాల్‌రెడ్డి, ఎంటామాలజీ ఏఈ వనజ, పారిశుధ్య విభాగం సిబ్బంది శ్రీనివాస్‌గౌడ్ తదితరులు పాల్గొన్నారు.



కార్యక్రమంలో పాల్గొన్న కార్పొరేటర్ సునీతాయాదవ్, అధికారులు

అల్వాల్ సర్కిల్ కార్యాలయంలో..

అల్వాల్, జూలై 15 (ఆంధ్రజ్యోతి): స్వయం సహాయక మహిళా బృందాల గ్రూపులకు దోమల ద్వారా వచ్చే వ్యాధులపై సోమవారం అల్వాల్ సర్కిల్ కార్యాలయంలో ఎంటమాలజీ, యూసీడీ ప్రాజెక్ట్ ఆఫీసర్, శానిటేషన్, మెడికల్ ఆఫీసర్ పర్యవేక్షణలో అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో యూసీడీ సీవో ప్రవీణ్, ఎంటమాలజీ సూపర్‌వైజర్‌లు గణేష్, రాజు, శ్రీనివాస్, మహిళలు, తదితరులు పాల్గొన్నారు.



దశరథ్‌కు ఎల్‌ఓసీ పత్రం అందజేస్తున్న ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్

దశరథ్‌కు ఎల్‌ఓసీ పత్రం అందజేత

మారేడుపల్లి, జూలై 15 (ఆంధ్రజ్యోతి): బన్సీలాల్‌పేట్ డివిజన్ సీసీ నగర్‌కు చెందిన దశరథ్‌కు ముఖ్యమంత్రి సహాయనిధి నుంచి మంజూరైన లక్ష రూపాయల ఆర్థిక సహాయం మంజూరు (ఎల్‌ఓసీ) పత్రాన్ని సోమవారం మారేడుపల్లిలో సనత్‌నగర్ ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్‌యాదవ్ అందజేశారు. దశరథ్ వెంట బీఆర్‌ఎస్ పార్టీ సీనియర్ నాయకులు కుర్మ లక్ష్మీపతి ఉన్నారు.

నేడు సీతాఫల్‌మండి మల్టీపర్పస్ ఫంక్షన్ హాలులో చెక్కుల పంపిణీ

బౌద్ధనగర్, జూలై 15 (ఆంధ్రజ్యోతి): ఆషాడ బోనాల పండుగ పురస్కరించుకుని మంగళవారం ఉదయం సీతాఫల్‌మండి మల్టీపర్పస్ ఫంక్షన్‌హాలులో చెక్కుల పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని టీపీసీసీ కార్యదర్శి ఆదం సంతోష్‌కుమార్ తెలిపారు. ప్రభుత్వ సలహాదారు వేం నరేందర్‌రెడ్డి ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరై అమ్మవారి ఆలయ నిర్వాహకులకు చెక్కులను పంపిణీ చేస్తారని తెలిపారు. సికింద్రాబాద్ నియోజకవర్గంలోని ఐదుడివిజన్లకు సంబంధించి 202 చెక్కులను పంపిణీ చేస్తున్నామని తెలిపారు.

ఆర్వోబ్రిడ్జిల దగ్గర నీరు నిలువకుండా చర్యలు

● దక్షిణ మధ్య రైల్వే జనరల్ మేనేజర్ అరుణ్ కుమార్ జైన్

హైదరాబాద్, జూలై 15 (ఆంధ్రజ్యోతి): రోడ్డు ఓవర్ బ్రిడ్జ్, రోడ్డు అండర్ బ్రిడ్జ్‌ల దగ్గర నీరు నిలువకుండా చర్యలు తీసుకోవాలని దక్షిణ మధ్య రైల్వే జనరల్ మేనేజర్ అరుణ్‌కుమార్ జైన్ అన్నారు. సోమవారం సికింద్రాబాద్ రైల్ నిలయంలో అదనపు జనరల్ మేనేజర్ ఆర్.ధనంజయులుతో కలిసి వివిధ శాఖాధిపతులతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమావేశం అయ్యారు. దక్షిణ మధ్య రైల్వే పరిధిలోని ఆర్వోబీ, ఆర్‌యూబీల భద్రతకు ప్రాధాన్యత ఇవ్వాలని అధికారులను ఆదేశించారు. ప్రస్తుతం కురుస్తున్న వర్షాలకు నీరు వీటి దగ్గర చేరే అవకాశం ఉందని, నీరు నిలువకుండ ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తూ చర్యలు తీసుకోవాలని అన్నారు. నీరు వెళ్లేందుకు ప్రత్యేక డ్రైవ్‌లు ఏర్పాటు చేయాలని, నీటి పంపింగ్ వ్యవస్థలను అందుబాటులో ఉండేలా చూడాలని ఆదేశించారు. భద్రతకు సంబంధించి 24 గంటలు ప్రత్యేక నిఘా ఉంచాలని సూచించారు. ఈ సమావేశానికి సికింద్రాబాద్, హైదరాబాద్, విజయవాడ, గుంతకల్లు, గుంటూరు, నాందేడ్ డివిజనల్ రైల్వే మేనేజర్లు హాజరయ్యారు.

చిలకలగూడలో సీపీఎం బస్తీబాట

బౌద్ధనగర్, జూలై 15 (ఆంధ్రజ్యోతి): బస్తీలో సమస్యలను పరిష్కరించాలని కోరుతూ సోమవారం చిలకలగూడలో సీపీఎం నాయకులు బస్తీబాట కార్యక్రమాన్ని నిర్వహించారు. సికింద్రాబాద్ జోన్ కమిటీ కన్వీనర్ అజయ్ బాబు ఆధ్వర్యంలో నాయకులు, కార్యకర్తలు దుకాణాలు, ఇంటింటికీ వెళ్లి కరపత్రాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా అజయ్‌బాబు మాట్లాడుతూ జూలై ఆరో తేదీన అడ్డగుట్టలో సీపీఎం బస్తీబాటను ప్రారంభించి పదిహేనవ తేదీన చిలకలగూడలో ముగించామని తెలిపారు. ప్రభుత్వం ఇచ్చిన వాగ్దానాలను తొందరగా నెరవేర్చాలని కోరుతూ పది రోజులుగా అనేకబస్తీలు, కాలనీలలో పర్యటించామన్నారు. అనేక సమస్యలతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని, ఉచిత కరెంట్ పథకం అమలు కావటంలేదని, చాలామందికి పింఛన్లు రావటం లేదని తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలను వెంటనే అమలు పర్చాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు ఆర్.మల్లేష్, బి.మధు, సూర్యప్రకాశ్, ఎల్లస్వామి, నరసింహ, సత్యనారాయణ, బాషా, ఫాతిమా, శాంతి, రాణి, సుజాత పాల్గొన్నారు.



డిప్యూటీకమిషనర్‌కి ఫిర్యాదు అందజేస్తున్న కార్పొరేటర్ సునీత

ప్రొటోకాల్ పాటించాలని ఫిర్యాదు

చిలకలగూడ, జూలై 15 (ఆంధ్రజ్యోతి): జీహెచ్‌ఎంసీ అధికారులు ప్రొటోకాల్ పాటించడంలేదని మెట్టుగూడ కార్పొరేటర్ రాసూరి సునీత సోమవారం, డిప్యూటీ కమిషనర్ రవికిరణ్‌కి ఫిర్యాదు చేశారు. డివిజన్ పరిధిలోని ఆలుగడ్డ బావి వద్దనున్న ముత్యాలమ్మ ఆలయం వద్ద 3లక్షల వ్యయంతో అధికారులు తనకి తెలియపరచకుండా పనులు ప్రారంభించారని, ప్రజాప్రతినిధులకి సమాచారం ఇచ్చి ప్రొటోకాల్ నిబంధనలు పాటించాలని తన ఫిర్యాదులో పేర్కొన్నారు.



అమ్మవారి ఘటంతో నందికంటి రవి, గౌరిశంకర్ భక్తులు, తదితరులు

అమ్మవారి ఘటానికి పూల అలంకరణ

రెజిమెంటల్‌బజార్, జూలై 15 (ఆంధ్రజ్యోతి): గండిమైసమ్మ ఆలయ అమ్మవారి ఘటానికి గ్రేటర్ హైదారాబాద్ నగర ఉపాధ్యక్షులు నందికంటి రవి ఆధ్వర్యంలో పూల అలంకరణ పూజ చేశారు. సోమవారం రెజిమెంటల్ బజార్‌లో ఉన్న అలయంలో అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించి అనంతరం అన్నదానం చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ సీనియర్ నాయకులు బాబురావు, అల్లాడి గౌరిశంకర్, నీలంకర్, ఆనంద్, శ్రీనివాస్, సుజన్, గోపి, మల్లేష్, సందీప్, రాజు తదితరులు పాల్గొన్నారు.